| PUBLICATION | EDITION | DATE |
|---|---|---|
| Vartha | Hyderabad | 16/04/2017 |

# కామధేను నుంచి కొత్తగా ఇంటర్‌లాక్ స్టీల్

**హైదరాబాద్, ఏప్రిల్ 15:** ఉక్కు, పెయింట్స్, ప్లైవుడ్ రంగంలో పేరుగాంచిన కామధేను గ్రూప్ నుంచి కొత్తగా ఉక్కువిభాగంలో ఇంటర్‌లాక్ స్టీల్ ఉత్పత్తిని మార్కెట్‌కు విడుదలచేసింది. పారిశ్రామిక ఉత్పత్తి తయారీలో ప్రగతి నమూనాపై పనిచేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. సాటి లేని శక్తి, లోపాలులేని సామర్థ్యం, ఖచ్చితమైన గుణాలు, రెట్టింపు రిబ్‌డిజైన్ తదితర అంశాలు కామధేను నెక్స్ట్ ఇంటర్‌లాక్ స్టీల్ ఉత్తమ గుణాలని తెల్పింది. కంపెనీ ఎంతోపరిశోధన అభివృద్ధిచేసిన తర్వాత అమలులోకి వచ్చింది. ఈ ధృఢమైన ఉత్పత్తి అదనపు బలం సమకూర్చబడే నిర్మాణాల్లో ఉపయోగించిన ఇతర సాధారణ స్టీల్ బార్స్‌తోపోలిస్తే 2.5 రెట్లు మెరుగైన శక్తివంతమైన ఇంటర్‌లాక్ గ్రిప్‌ని అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ప్రస్తుత నిర్మాణరంగంలో ఆకాశహర్మ్యాలు ఎక్కువ వస్తున్నందున వాటికి అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన బలం ఉండాలని, స్మార్ట్‌సిటీభావన భారత్ కొత్త చిత్రాన్ని నిర్వచిస్తోందని, బలమైన పునాదిని వేసేందుకు ఉత్తమమైన నాణ్యతతో కామధేను కొత్త ఇంటర్‌లాక్‌స్టీల్‌ను అందిస్తుందన్నారు. కామధేను ఎస్ఎక్స్‌టి పేరిట ఇంటర్‌లాక్‌స్టీల్ నిర్మాణరంగానికి ఎంతో అనువైనదని సంస్థ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ వెల్లడించారు. కంపెనీ ఉక్కు, పెయింట్స్, ప్లైఉడ్‌రంగాల్లో అన్ని ఉత్పత్తుల్ని తయారుచేసి మార్కెటింగ్‌చేసి పంపిణీ చేస్తుందని, ఐఎస్ఐ ధృవీకరణకలదని బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో జాబితా అయిందన్నారు. దేశవ్యాప్తంగా 60కిపైగా ఫ్రాంఛైజీ తయారీ యూనిట్లు పెయింట్ విభాగంలో నాలుగు వేల మంది డీలర్లు, ఉక్కు విభాగంలో 4500 మంది డీలర్లు, పంపిణీదారులు ఉన్నట్లు వెల్లడించింది.

